క్లుప్తంగా

గడపగడపకు డీఎస్పీ ప్రచారం



మోర్తాడ్: మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గురువారం ధర్మసమాజ్ పార్టీ నాయకులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీన నేతలు మాట్లాడుతూ..తెలంగాణలో తొంభై శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రాజ్యాధికారం కట్టబెట్టాలనే సంకల్పంతో పార్టీ ఏర్పాటైందన్నారు. నాయకులు ఉమేష్, రాజేశ్వర్, గంగాధర్, రాజేశ్వర్, రవీందర్, ప్రశాంత్, నారాయణ పాల్గొన్నారు.

చేపపిల్లల పంపిణీ



రెంజల్(బోధన్): మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం మండలంలోని మత్స్యకారులకు మంజూరైన చేప పిల్లలను ఎంపీపీ లోలపు రజని, ఎంపీడీవో శంకర్, రెంజల్ సర్పంచ్ మర్ల రమేశ్‌కుమార్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలానికి 14 లక్షల చేప పిల్లలు మంజూరైనట్లు వివరించారు. మత్స్యకారులు చేపల పెంపకం ద్వార అభివృద్ధి చెందాలని సూచించారు. మత్స్యశాఖ జిల్లా అధికారి రాజనర్సయ్య, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి



మాక్లూర్: మండలంలోని మాణిక్‌బండార్ నుంచి అమ్రాద్ వరకు కొనసాగుతున్న బీటీ రోడ్డు పనుల్లో నాణ్యత లోపిస్తుందని, అధికారులు స్పందించి నాణ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుద్దు గంగాధర్ పేర్కొన్నారు.మండలంలోని మాణిక్‌బండార్ వద్ద గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టర్లు నాసిరకం పనులు చేపట్టడం వల్ల బీటీ రోడ్లు మున్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయన్నారు. నాయకులు లక్ష్మన్, పోతన్న తదితరులున్నారు.

పంటపొలాల పరిశీలన




బోధన్: సాలూర మండలంలోని తగ్గెల్లిగ్రామ శివారులో గురువారం రుద్రూర్ కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వివిధ పంటపొలాలను పరిశీలించారు. సోయాచిక్కుడు, పత్తి పంటలను పరిశీలించి, సస్యరక్షణకు రైతులకు పలు సూచనలు చేశారు. శాస్త్రవేత్తలు డాక్టర్ అంజయ్య, రాజేందర్, రఘువీర్, బీవి రాజ్‌కుమార్, ఎం శ్వేత, విజయ్, లిఖిత, రైతులు పాల్గొన్నారు.

క్రీడాసామగ్రి పంపిణీ




రెంజల్(బోధన్): మండలంలోని క్రీడాప్రాంగణాలకు మంజూరైన క్రీడా సామగ్రిని ఆయా గ్రామాల కార్యదర్శులకు గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ లోలపు రజని, ఎంపీడీవో శంకర్, సర్పంచ్ మర్ల రమేశ్‌కుమార్ పంపిణీ చేశారు. క్రీడాప్రాంగణాలను యువత సద్వినియోగించుకోవాలనివారు సూచించారు.

మెండోరా మండలంలో..



బాల్కొండ: మెండోరాలో గురువారం కేసీఆర్ క్రికెట్ కిట్స్‌ను యువకులకు ఎంపీపీ సుకన్య పంపిణీ చేశారు. డీసీసీబీ డైరెక్టర్ శేఖర్, జెడ్పీటీసీ తలారి గంగాధర్, ఎంపీడీవో శ్రీనివాస్, తదితరలుఉ పాల్గొన్నారు.

మైనారిటీలకు కుట్టుమిషన్లు..



భీమ్‌గల్: పట్టణంలోని మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాల్లో గురువారం మైనారిటీలకు మంజూరైన కుట్టుమిషన్లను ఎంపీపీ మహేష్, జెడ్పీటీసీ చౌట్‌పల్లి రవి పంపిణీ చేశారు. మున్సిపాల్ ఇన్‌చార్జి కమిషనర్ రాజేందర్, ఎంపీడీవో రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రక్త పరీక్షలకు తిప్పలు!

డొంకేశ్వర్ పీహెచ్‌సీలో దుస్థితి

- కంప్యూటర్ ఆపరేటర్ పోస్టు ఖాళీ
- ల్యాబ్ టెక్నీషియన్‌పై అదనపు భారం
- పట్టించుకోని వైద్యాధికారులు



బ్లడ్ శాంపిల్స్ తీస్తున్న ల్యాబ్ టెక్నీషియన్



డొంకేశ్వర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

డొంకేశ్వర్(ఆర్మూర్): టీ–హబ్ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు ఉచితంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పలు చోట్ల ల్యాబ్ టెక్నీషియన్లే పనులన్నీ చేసుకోవాల్సి వస్తోంది. డొంకేశ్వర్ పీహెచ్‌సీలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఏడాది కాలంగా కంప్యూటర్ ఆపరేటర్ పోస్టు ఖాళీగా ఉండడంతో కంప్యూటర్లో వివరాల నమోదు, బార్ కోడింగ్ చేయడం, రోగుల నుంచి రక్త నమూనాలను సేకరించడం, రిపోర్టులు ఇవ్వడం ఏకకాలంలో సాధ్యం కావడం లేదు. ప్రస్తుతం ఎల్‌టీగా పని చేస్తున్న దిలీప్ ఒక్కరే నాలుగు రకాల పనులు చేయాల్సి వస్తోంది. దీంతో వచ్చిన రోగులు గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. తద్వారా రక్త పరీక్షలు ఆలస్యం అవుతున్నాయి. ఒక్కోసారి నిర్ణీత సమయం అయిపోవడంతో రోగులు వెనుదిరుగుతున్నారు.

పీహెచ్‌సీని పట్టించుకోని మెడికల్ ఆఫీసర్..

ఇక్కడ మెడికల్ ఆఫీసర్‌గా పని చేస్తున్న మహిళా వైద్యురాలు పీహెచ్‌సీని సక్రమంగా పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఆమె సక్రమంగా డ్యూటీకి రారని, వారంలో ఒకటి, రెండు సార్లు వస్తారని ఆరోపణలున్నాయి. వచ్చినప్పటికీ ఆస్పత్రి సమస్యలు పట్టించుకోవడం లేదని, గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు సైతం చేయరని పలువురు పేర్కొంటున్నారు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసినా ఎలాంటి చర్యలు తీసుకోకుండా మిన్నకుండిపోవడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకే..

డొంకేశ్వర్ పీహెచ్‌పీ పరిధిలో మొత్తం 13 గ్రామ పంచాయతీలున్నాయి. ప్రస్తుతం గ్రామాల్లో వైరల్ ఫీవర్లతో పాటు డెంగ్యూ, టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు విజృంభించాయి. దీంతో ప్రజలు రక్త పరీక్షలు చేసుకోవడానికి నిత్యం పీహెచ్‌సీకి క్యూ కడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం టీ–హబ్ ద్వారా మొత్తం 53 రక్త పరీక్షలను ఉచితంగా చేయిస్తోంది. ఇందులో థైరాయిడ్ పరీక్షను గత కొన్ని రోజులుగా చేయడం లేదు. తద్వారా థైరాయిడ్ బాధితులు ప్రయివేటు ల్యాబ్‌లకు వెళ్లాల్సి వస్తోంది.

డొంకేశ్వర్‌లో ప్రతీరోజు 40–50 రోగుల నుంచి బ్లడ్ శాంపిళ్లు తీస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి 10:30 గంటల వరకు మాత్రమే అవకాశం ఉంటుంది. ఎందుకంటే శాంపిళ్లను జిల్లా కేంద్రానికి తీసుకెళ్లే వాహనం 10:30 గంటల తర్వాత అందుబాటులో ఉండదు. దీంతో వచ్చిన వారందరి పేర్లు నమోదు చేసుకుని బ్లడ్ శాంపిళ్లు తీయడం, మునుపటి రోజు శాంపిల్స్ ఇచ్చిన వారికి రిపోర్టులు ఇవ్వడం ల్యాబ్ టెక్నీయన్‌పై తీవ్ర ఒత్తిడి పెరుగుతోంది. ఇటీవల మారంపల్లి సబ్ సెంటర్ నుంచి ఎంఎల్‌ఎచ్‌పీ ఉద్యోగిని ల్యాబ్ టెక్నీషియన్‌కు అసిస్టెంట్‌గా నియమించినప్పటికీ ఆయనకు కంప్యూటర్ పని రాకపోవడంతో తిరిగి ఆయనే పని చేసుకుంటున్నారు.

మెరుగైన విద్యుత్ సరఫరాకు అధిక ప్రాధాన్యం

- తెలంగాణ రాష్ట్రంలో 18,567 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి
- స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి



కోటగిరిలో సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

కోటగిరి(రుద్రూర్): రాష్ట్రంలో మెరుగైన విద్యుత్ సరఫరాకు తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కోటగిరిలో నూతనంగా నిర్మించిన 132/33 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను గురువారం స్పీకర్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. స్వరాష్ట్రం ఏర్పాటుతో తెలంగాణలో విద్యుత్ కష్టాలు పూర్తిగా తొలగిపోయాయన్నారు. ప్రస్తుతం దేశంలో వ్యవసాయరంగానికి 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 7778 మెగావాట్లుకాగా ప్రస్తుతం 18,567 మెగావాట్లుకు పెరిగిందన్నారు. గత తొమ్మిదిన్నర ఏళ్లలో విద్యుత్ ఉత్పత్తి, సరఫరా వ్యవస్థల కోసం రూ. 97వేల కోట్లు ఖర్చు చేసినట్టు వెల్లడించారు. అనంతరం యువతకు స్పోర్ట్స్ కిట్స్, మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. ట్రాన్స్‌కో, జెన్‌కో డైరెక్టర్ జగత్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఎస్‌ఈ రవీందర్, బోధన్ ఆర్డీవో రాజాగౌడ్, ఎంపీపీ సునీత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలతో ప్రతి ఇంటా సంబురం

- రాష్ట్రానికి పెద్ద దిక్కు కేసీఆర్
- ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



బాద్గుణలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

నందిపేట్(ఆర్మూర్): సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలతో ప్రతి ఇంట్లో సంబురం నెలకొందని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. నమస్తే నవనాథపురం కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన మండలంలోని బాద్గుణలో ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాడవాడలా తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం వివిధ సామాజిక భవనాలకు భూమిపూజ, రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి పెద్దదిక్కు కేసీఆర్ అన్నారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. యువకులకు క్రికెట్ కిట్లను అందజేశారు. ఎంపీపీ వాకిడి సంతోష్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎర్రం యమున ముత్యం, సర్పంచ్ చిట్టిడి బోజారెడ్డి, నాయకులు మచ్చర్ల సాగర్, జనార్దన్, లోకేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహిళలకు బతుకమ్మ చీరలను, అలాగే మండలంలోని అన్ని గ్రామాల క్రీడా ప్రాంగణాలకుగాను క్రీడా సామాగ్రి కిట్‌లను ఎమ్మెల్యే అందజేశారు. ఎంపీపీ మాస్త ప్రభాకర్, ఎంపీడీవో జె క్రాంతి, తహసీల్దార్ మహ్మద్ షబ్బీర్, వైస్ ఎంపీపీ సుక్కి సుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

- బోధన్ ఎమ్మెల్యే షకీల్
- గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభం



జన్నెపల్లిలో జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నవీపేట: రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో కేసీఆర్ పథకం అమలవుతుందని బోధన్ ఎమ్మెల్యే షకీల్ పునరుద్ఘాటించారు. మండలకేంద్రంతోపాటు, అభంగపట్నం, మద్దెపల్లి, జన్నెపల్లి గ్రామాల్లో గురువారం పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిఇంట్లో ఆసరాగా నిలుస్తున్నాయన్నారు. కరోనా కష్టకాలంలో మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి ప్రజలకు చిల్లిగవ్వ సహాయం చేయలేదన్నారు. కేటీఆర్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల ఇష్టంతో సీఎం అవుతాడే గానీ బీజేపీ దీవెనలతో కాదన్నారు. అనంతరం ఎమ్మెల్యే జన్నెపల్లికి వెళ్తుండగా మార్గమధ్యలో మద్దెపల్లి తండా మహిళలు ఎమ్మెల్యే కాన్వాయ్‌ను ఆపారు. తండాలో అర్హులైన కొందరికి ఆసరా పింఛన్లు రావడం లేదని, సొంతిళ్లు లేవని సమస్యలను చెప్పుకున్నారు. ఎంపీపీ సంగెం శ్రీనివాస్, జెడ్పీటీసీ నీరడి సవిత, బీఆర్‌ఎస్ నాయకులు నర్సింగ్‌రావ్, అబ్బన్న, తెడ్డు పోశెట్టి, దొంత ప్రవీన్, బుచ్చన్న పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

మాక్లూర్: దళిత, బీసీబంధులతోపాటు గత ఎన్నికల్లో హామీలిచ్చిన నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూంల ఇళ్లు వంటి సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించాలని మదన్‌పల్లి ఎంపీటీసీ గోవూరు ఒడ్డెన్న డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో క్రాంతి గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాస్త ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై సమావేశాన్ని కొనసాగించారు. ఈసందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ సరాఫరాలో ఇబ్బందులే లేకుండా చూడాలని ఎంపీపీ మాస్త ప్రభాకర్ విద్యుత్‌శాఖ ఏఈ గోపీకి సూచించారు. అలాగే ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. తహసీల్దార్ మహ్మద్ షబ్బీర్, వైస్ ఎంపీపీ సుక్కి సుజాత తదితకెలె పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఔషధరంగంలో ఉపాధి అవకాశాలు

మాక్లూర్: ఔషధ రంగంలో విద్యార్థులకు అపార ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని విజయ్ ఫార్మసి కళాశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి అన్నారు. దాస్‌నగర్ వద్దగల విజయ్ కాలేజ్ ఆఫ్ ఫార్మసి కళాశాలలో గురువారం జరిగిన ఓరియెంటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. ఔషధరంగంలో విద్యార్థులు ఎప్పటికప్పుడు సరికొత్త పరిశోధనలు చేయాలన్నారు. భువనగిరి భార్గవ్, సురేష్, గణేష్ పాల్గొన్నారు.

షేక్‌బాబు సేవలు మరువలేనివి

బోధన్: పార్టీ సీనియర్ నాయకుడు, అమరుడు షేక్‌బాబు అందించిన సేవలు మరువలేనివని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ అన్నారు. బోధన్‌కు చెందిన షేక్‌బాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో గురువారం పట్టణంలో ఆయన సంతాప సభ నిర్వహించారు. పార్టీ నేతలు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు భూమన్న, సుధాకర్, బోసుబాబు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

నవీపేట: మండల కేంద్రానికి చెందిన రామకృష్ణ మలేషియాలో చిక్కుకోగా అతని కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి గురువారం పరామర్శించారు. వారికి రూ. 25వేల ఆర్థిక సహాయం అందజేశారు. నాయకులు ద్యాగసరిన్,రాజేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

సేవారత్న అవార్డు

బోధన్‌టౌన్(బోధన్): నేషన్స్ ఫ్రైడ్‌బుక్ ఆఫ్ రికార్డ్స్ 202 ప్రకటించిన సేవారత్న అవార్డును మేము సైతం స్వచ్చంద సంస్థ దక్కించుకుంది. సంస్థ చైర్మన్, ఫౌండర్ నవీన్‌కుమార్ గురువారం మాట్లాడుతూ.. అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు.

క్రీడాకారిణికి సన్మానం

బాల్కొండ: ముప్కాల్‌లోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థి అనన్య జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించింది. దీంతో విద్యార్థినిని గురువారం లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించారు. రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అభినందన

మోర్తాడ్: రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో జిల్లా జట్టు తరపున మండలంలోని తిమ్మాపూర్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా విద్యార్థులను గురువారం హెచ్‌ఎం ఉపాధ్యాయులు అభినందించారు.

జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ

మాక్లూర్: ఆర్మూర్ మండలం మునిపల్లిలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి క్రీడాపోటీల్లో దాస్‌నగర్ మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థులు ఖోఖో, వాలీబాల్, చెస్, టెన్నికాయిట్, పరుగుపందెం, షాట్‌పుట్, హైజంప్, లాంగ్‌జంప్, త్రోబాల్ వంటి పోటీల్లో విజేతలుగా నిలిచారు. దీంతో గురువారం పాఠశాలలో విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

నూనె పంపిణీ



బోధన్‌టౌన్(బోధన్): దేవాదాయ శాఖ పరిధిలో లేని ఆలయాలకు, దుర్గా మాత మండపాలకు దీపారాధన కోసం చిలుకూరి బాలజీ ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరాం మహారాజ్ ఆధ్వర్యంలో నూనె పంపిణీ చేశారు. ఆలయ అర్చకులు అభిషేక్ శర్మ, శిల్పి శివ, జగదీష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆశావర్కర్ల ముందస్తు అరెస్ట్

వర్ని: ఆశా వర్కర్లు తలపెట్టిన చలో నిజామాబాద్ కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడానికి వర్ని, చందూర్, మోస్రా మండలాల్లో వారిని పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లను తరలించారు.

బతుకమ్మ చీరల పంపిణీ

వర్ని/బాల్కొండ/భీమ్‌గల్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో గురువారం స్థానిక ప్రజాప్రతినిధులు మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. చందూర్‌లో ఎంపీపీ లావణ్య రామ్‌రెడ్డి చీరలను పంపిణీ చేశారు. అలాగే వర్నిలో ఎంపీడీవో బషీరుద్దీన్ బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు. అంతాపూర్ సర్పంచ్ పద్మ, కార్యదర్శి వినోద్ పాల్గొన్నారు. బాల్కొండ,ముప్కాల్, మెండోరా మండల కేంద్రాల్లో ఎంపీపీలు లావణ్య, సామ పద్మ, సుకన్య, జెడ్పీటీసీలు దాసరి లావణ్య, బద్దం నర్సవ్వ, తలారి గంగాధర్, వైస్ ఎంపీపీలు శ్రీకాంత్, ఆకుల చిన్నరాజన్న, సరస్వతి, ఎంపీడీవోలు సంతోష్‌కుమార్, దామోదర్, శ్రీనివాస్ చీరలను పంపిణీ చేశారు. భీమ్‌గల్ మండలంలోని బాబాపూర్ గ్రామంలో ఎంపీపీ ఆర్మూర్ మహేష్, జెడ్పీటీసీ చౌట్‌పల్లి రవి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ అతిక్, ఎంపీటీసీ సుర్జిల్, అధికారులు, ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.





చందూర్‌లో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు.. బాల్కొండలో..



బాబాపూర్‌లో..

రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే



బోధన్‌లో కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరిస్తున్న పార్టీ నాయకులు

బోధన్‌టౌన్(బోధన్): రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పార్టీ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో గురువారం పార్టీ నేతలు ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు హరికాంత్ చారీ, పాషా మోయినొద్దిన్, అబ్బగోని గంగాధర్‌గౌడ్, తలారి నవీన్, సాజిద్, దాము, అలీ, చిరంజీవి ఉన్నారు.

రుద్రూర్ మండలంలో



బొప్పాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నేతలు

రుద్రూర్: మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో గురువారం మండల కాంగ్రెస్ నాయకులు 'ఇంటింటికీ కాంగ్రెస్' ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు ఇందూర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో, దేశంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వాలేనన్నారు. బొప్పాపూర్ ఉపసర్పంచ్ పట్ల సురేష్, నాయకులు తోట అరుణ్ కుమార్, దత్తు, బుర్కా శ్రీనివాస్, పార్వతి ప్రవీణ్, అశోక్, సాయిలు, ప్రభాకర్ పాల్గొన్నారు

అంగన్‌వాడీల సమ్మె విరమణ



పెర్కిట్(ఆర్మూర్): తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేపట్టిన అంగన్‌వాడీలు గురువారం సమ్మె విరమించారు. ఈమేరకు వారు పెర్కిట్ ఐసీడీఎస్ కార్యాలయంలో ఏసీడీపీవో జ్యోతికి సమ్మె విరమిస్తున్నట్లు అంగన్‌వాడీలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలీకృతం కావడంతో సమ్మె విరమించి, విధుల్లో చేరుతున్నట్లు తెలిపారు. సిబ్బంది చంద్రకళ, లక్ష్మీ, సునంద, శోభ, పద్మ, సంగీత తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్ భవనానికి శంకుస్థాపన



భీమ్‌గల్: పట్టణంలో రూ. 2.80 కోట్లతో నిర్మించబోయే ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌజ్ భవన నిర్మాణ పనులకు గురువారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. నాయకులు జెడ్పీటీసీ చౌట్‌పల్లి రవి, ప్రజా ప్రతినిదులు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సినిమాలు	తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	మంత్ ఆఫ్ మధు (తెలుగు) - 7.35 మామా మశ్చీంద్ర (తెలుగు) - 10.10
స్క్రీన్-2 –	మాడ్ (తెలుగు)-12.20, 6.40, 9.30 స్కంద (తెలుగు) - 3.10
స్క్రీన్-3 –	రూల్స్ రంజన్ (తెలుగు) - 12.00, 6.40, 10.00 ; స్కంద - 03.50
స్క్రీన్-4 –	మామా మశ్చీంద్ర (తెలుగు)- 11.40 ; జవాన్ (తెలుగు) 2.50 ; స్కంద - 6.15 ; చిన్నా (తెలుగు) 9.45

పల్లెల అభివృద్ధికి కేంద్రం నిధులు



బోధన్: పల్లెల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధులిస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్‌రెడ్డి అన్నారు. చాయ్ పే చర్చ కార్యక్రమంలో భాగంగా గురువారం సాలూర మండలంలోని సాలంపాడ్ క్యాంప్‌లో ఆయన పర్యటించి, ప్రజలతో ముచ్చటించారు. ఈసారి ఎన్నికల్లో బోధన్ సెగ్మెంట్‌లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాల్సిన అవశ్యకతను వివరించారు. అలాగే ఇటీవల నిజామాబాద్‌లో నిర్వహించిన మోదీ సభకు తరలివచ్చిన నియోజకవర్గ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్, వివిధ మోర్చాల ప్రతినిధులు పాల్గొన్నారు.